సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 03 | బుధవారం | 02.04.2025



## ఓరుగల్లు నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం

**బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీపై ఫోకస్ పెట్టిన అధినేత**

**హైదరాబాద్, మన చౌరాస్తా :**

బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురు చూస్తున్నారన్నారు ఆ పార్టీ అధినేత కేసీఆర్. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఎర్రవెల్లి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేసీఆర్.. ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నేడు ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభ స్థలానికి భూమిపూజ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలన్నారు కేసీఆర్. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు.. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఇక.. సిల్వర్‌జూబ్లీ మహాసభ నిర్వహణ బాధ్యతలను అప్పగించినందుకు కేసీఆర్‌కు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు ధన్యవాదాలు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీ పడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ నేతలు కొనియాడారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

2 లో






## భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి

- జనగామలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

2 లో

General News




# భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు
- జనగామలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

**జనగామ, మన చౌరాస్తా :** సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని, వర్సిటీలో నిర్బంధాన్ని నిలిపివేయాలని, విద్యార్థినేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీపీఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లే కార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాపర్తి రాజు మాట్లాడుతూ హెచ్‌సీయూ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థి నేతలపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందని, ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. కాలుష్యం కోరల్లో హైదరాబాద్ మహానగరం చిక్కుకోకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే అరుదైన వృక్షాలను కొట్టివేయకుండా భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, మునిగేల రమేష్, చిట్యాల సోమన్న, బిట్ల గణేష్, పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, పార్టీ పట్టణ మండల నాయకులు కల్యాణ లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పాము శ్రీకాంత్, పి కళ్యాణి, ధర్మ భిక్షం, అజ్మీర సురేష్‌నాయక్, ఏదునూరి మదర్, నరసింహస్వామి, లతాకుమారి, తాండ్ర ఆనందం, బ్లెస్సింగ్ టన్, పంతం సాయి, ప్రసాద్, భునాద్రి వెంకటాద్రి, సుధాకర్, గాడి శివలింగం, కచ్చగళ్ళ వెంకటేష్, మున్నీర్ నామాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని శాతాపురంలో సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. చౌక దుకాణంలో సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందజేశారు. తమ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వమని, నిత్యం వారి గురించే ఆలోచిస్తూ అభివృద్ధి దిశగా కొనసాగుతున్నమన్నారు. రైతులు సన్న బియ్యం సాగు పెంచి రూ.500 బోనస్ తీసుకోవాలన్నారు. అందువల్ల ఈ సారి రికార్డు స్థాయిలో వరి పంట వచ్చిందన్నారు. పేదలకు నిలువ నీడ కల్పించాలని నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, మొదటి దశలో రాలేదని నిరుత్సాహపడ కూడదన్నారు. అర్హులైన వారికి కూడా రెండవ దశలో తప్పనిసరిగా అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లతోపాటుగా ఈబీసీ వారికి కూడా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. ఈ పథకాన్ని ఏప్రిల్ 14 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కృష్ణమూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, కొండయ్య, సంతోష్, యాకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అభి గౌడ్‌కు అభినందన

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఆర్టీఏ మెంబెర్‌గా నియమితులైన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పని చేసే కార్యకర్తలను ఎల్లప్పుడు గుర్తిస్తుందన్నారు. వారందరిని కాపాడుకోవడంతో పాటు అవకాశాలు ఇవ్వడంలోనూ ముందుంటుందన్నారు. దాదాపు 15 ఏళ్లుగా ఓ స్టూడెంట్ లీడర్‌గా పార్టీలో పనిచేస్తున్న అభిగౌడ్‌ను పార్టీ హైకమాండ్ గుర్తించి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్‌గా అవకాశం ఇవ్వడం సంతోషమన్నారు. అభి రాబోయే రోజుల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ అనందనలు తెలిపారు. అనంతరం అభి గౌడ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తకు ఆర్టీఏ మెంబర్‌గా అవకాశం కల్పించిన పార్టీ హైకమాండ్‌తో పాటు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నీటి తొట్టిలో జారి పడి వ్యక్తి మృతి

పాలకుర్తి, మన చౌరాస్తా : ఇంట్లో ఉన్న నీటి తొట్టిలో జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావీలాలలో చోటుచేసుకుంది. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొంగరి అశోక్ ( 42 ) సోమవారం రాత్రి ఇంటి ముందు ఉన్న నీటి తొట్టి వద్ద కాళ్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు వెళ్లారు . రాత్రి కావడంతో అనుకోకుండా ప్రమాదవశాత్తు జారి పడ్డారు. కుటుంబ సభ్యులు గమనించలేదు. అక్కడికక్కడే మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# గోమాత కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీ శ్రీ అంబాత్రేయ క్షేత్రంలో ఏప్రిల్ 4వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న గోమాత కళ్యాణ మహోత్సవ పోస్టర్‌ను జనగామ గీత ఆశ్రమంలో అర్చకులు రాజేశ్వర్, సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ గోమాత కళ్యాణానికి కి ప్రతి ఒక్కరు హాజరు కావాలని, సనాతన ధర్మాన్ని సంస్కృతి పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రంగయ్య నాయక్, భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్‌నాయక్, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ కుమార్, జిల్లా నాయకులు తులసి రామ్ నాయక్, ప్రవీణ్ నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# అండర్ పాస్ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం..

## కేవీపీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్

**జనగామ, మన చౌరాస్తా :**

జనగామ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్ లో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలు చేస్తున్న పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కేవీపీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో 66 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ, అధికారులు స్పందించకపోవడం సరాకాదన్నారు. మంగళవారం రోజు రిలే నిరాహార దీక్షకు శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో రోడ్డు మూసివేసి సరికాదన్నారు. ఈ రోడ్డు లేకుంటే మూడో విడత మొదటి రెండు ఇందిరమ్మ కాలనీ, ఎస్ రెడ్డి నగర్ మూడో విడత ఇందిరమ్మ కాలనీ, ఎల్లంల, సిద్ధంకి, చౌదరిపల్లి, పెద్దరామచర్ల, పోచ్చన్నపేట, శ్రీనివాసపురం, గుండ్లగూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. సుమారు 10,000 మందికి ఉపయోగపడే ఈ రోడ్డు ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని శేఖర్ హెచ్చరించారు.

కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం, ఉపాధ్యక్షులు గద్దం యాదగిరి, మహిళా కో కన్వీనర్లు ఎండి హతీయ, సుల్తానా, మచ్చ సంధ్య, కేవీపీఎస్ పట్టణ అధ్యక్షులు మేడ నరసింహులు, నాయకులు రాగల రామ నరసయ్య, గంగదారి సురేష్, ఎర్ర రజిత, బూడిద రాజి, బత్తుల అరుణ, కర్ర కవిత, కొంగరి సునీత తదితరులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను



www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## సన్నం బియ్యం పంపిణీకి

# విస్తృత చర్యలు

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వెల్లడి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో సన్నబియ్యం పంపిణీకి విస్తృత చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం శ్రీకారం చుట్టి ప్రారంభించడంతో జిల్లాలో మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలో శాతా పురం, దేవరుప్పుల మండలం నీర్మాల, కొడకండ్ల మండలం శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 1,61,264 రేషన్ కార్డులకు గాను నిత్యవసర దుకాణాల ద్వారా 3151.228 మెట్టు టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి బుధవారం లింగాల గణపురం మండలంలో ఉదయం నాగారం, నెల్లుట్ల, లింగాల ఘనపూర్ లలోను, అదేవిధంగా సాయంత్రం రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి, జాఫర్ గూడెం, కుర్చపల్లి గ్రామాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పంపిణీ చేయనున్నారని తెలియజేశారు. ధనికులకు లాగానే సామాన్యులకు కూడా కడుపునిండా అన్నం అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీకి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. రైతులు సన్న బియ్యం సాగు పెంచాలని గొప్ప ఉద్దేశంతో 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రోత్సహించడం జరిగిందని తెలియజేశారు. అందువలననే జిల్లాలో రికార్డు స్థాయిలో వరి పంట వచ్చిందన్నారు.

## ఎమ్మెల్యే కడియంకు ఆహ్వానం

లింగాలఘణపురం, మన చౌరాస్తా : లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలోని శ్రీవీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 6వ తేదీన శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించనున్న కల్యాణ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు ఆహ్వానించారు. హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి కల్యాణ వేడుకకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, ధర్మకర్తల మండలి చైర్మన్, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

